ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
గురువారం
24 జులై
2025





# ప్రైవేట్ హాస్పిటళ్లకు వెళ్లి ఆర్థిక ఇబ్బందులు కొనితెచ్చుకోవద్దు

### యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు



యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్: ప్రభుత్వ హాస్పిటళ్లలో అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని, అనవసరంగా ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లి ఆర్థిక ఇబ్బందులు కొనితెచ్చుకోవద్దని యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు తెలిపారు. తుర్కపల్లి మండలం పల్లెపహాడ్ లోని పల్లె దవాఖానను బుధవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. చిన్న పిల్లలకు వేసే వ్యాక్సిన్ ప్రక్రియ సరళిని స్వయంగా పరిశీలించి రెగ్యులర్ గా వ్యాక్సిన్ వేస్తున్నారా.? అని తెలుసుకున్నారు. హాస్పిటల్ పరిసరాలను పరిశీలించి నీట్ గా ఉంచుకోవాలని సూచించారు. ఆస్పత్రికి రోజుకు ఎంతమంది పేషెంట్లు వస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హాస్పిటల్ లో డాక్టర్లు, సిబ్బంది అందుబాటులో ఉంటూ వచ్చే పేషెంట్లకు నాణ్యమైన వైద్యం అందించాలని ఆదేశించారు. సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ టైంకు వైద్యం అందించాలన్నారు. వైద్య సిబ్బంది సమయపాలన పాటించకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు.

**రుస్తాపూర్ జెడ్పీహెచ్ఎస్ ను తనిఖీ చేసిన కలెక్టర్**

తుర్కపల్లి మండలం రుస్తాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ హనుమంతరావు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. టీచర్ల అటెండెన్స్ రిజిష్టర్ ను చెక్ చేసి ఎంతమంది స్టాఫ్ వచ్చారని తెలుసుకున్నారు. స్కూల్ లో ఎంతమంది పిల్లలు చదువుకుంటున్నారని టీచర్లను అడిగి తెలుసుకున్న కలెక్టర్.. విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉన్న కారణంగా బడిబాట కార్యక్రమం చేపట్టి స్టూడెంట్స్ సంఖ్య పెరగేలా చూడాలని ఆదేశించారు. వంటగదిని, వంటకు ఉపయోగించే వంట సరుకుల నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెట్టాలని సూచించారు. అనంతరం విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాన్ని స్వయంగా పరిశీలించి పదో తరగతి స్టూడెంట్స్ తో పాఠాలు చదివించారు. ప్రతి సబ్జెక్టుపై విద్యార్థులు పట్టు సాధించేలా టీచర్లు బోధన కొనసాగించాలన్నారు. ఇప్పటినుండే విద్యార్థులు ఫైనల్ ఎగ్జాంకు ప్రిపేర్ అయ్యేలా టీచర్లు చొరవ చూపాలని సూచించారు. ఈ ఏడాది కూడా 100 శాతం ఉత్తీర్ణత సాధించి జిల్లాను ఫస్ట్ ప్లేస్ లో నిలపాలని కోరారు.

## నర్సన్న హుండీ ఆదాయం రూ.2.45 కోట్లు



యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్: యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానం హుండీలను బుధవారం ఆలయ అధికారులు లెక్కింపు చేపట్టారు. గత 41 రోజులుగా హుండీలలో భక్తులు సమర్పించిన నగదు, బంగారం, వెండిని బయధవారం సిబ్బంది లెక్కించారు. ఎస్పీఎఫ్, హోంగార్డుల భద్రత నడుమ హుండీలను కొండ కింద సత్యనారాయణస్వామి వ్రత మండపంలోని ప్రత్యేక హాల్ కు తరలించి, హుండీలలోని కానుకలను కౌంట్ చేశారు. హుండీలలో భక్తులు సమర్పించిన కానుకల్లో రూ.2,45,48,023 నగదు రాగా.. 38 గ్రాముల బంగారం, 2 కిలోల 800 గ్రాముల వెండి సమకూరిందని ఈవో వెంకటరావు చెప్పారు. ఇక హుండీలలో విదేశీ కరెన్సీని కూడా భక్తులు అధిక మొత్తంలో సమర్పించారు. అమెరికా 1036 డాలర్లు, ఇంగ్లాండ్ 45 పౌండ్లు, సౌదీ అరేబియా 5 రియాల్స్, సింగపూర్ 10 డాలర్లు, ఆస్ట్రేలియా 5 డాలర్లు, ఖతార్ 1/2 రియాల్స్, ఒమన్ 500 బైసా, శ్రీలంక 500 రూపీస్, అరబ్ ఎమిరేట్స్ 70 ధీరమ్స్, మలేషియా 23 రింగిట్స్, కెనడా 20 డాలర్లు, బెహ్రీన్ 2 కరెన్సీ వచ్చినట్లు ఆలయ ఈవో వెంకటరావు వెల్లడించారు.

## ప్రజల సంక్షేమమే లయన్స్ క్లబ్ కర్తవ్యం





### లయన్ మదన్ మోహన్,
### లయన్ డాక్టర్ కోమటి రెడ్డి గోపాల్ రెడ్డి

అబ్దుల్లాపూర్‌మెట్, రోమింగ్ న్యూస్: ఒర్లాండో 107వ ఇంటర్నేషనల్ కన్వెన్షన్‌లో పాల్గొన్న లయన్ మదన్ మోహన్ రెపాల భారత్ పర్యటనలో మొదటి రోజు విశేష సేవా కార్యక్రమాలు అమెరికాలోని ఒర్లాండో నగరంలో నిర్వహించిన 107వ లయన్స్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ కు భారతదేశం నుండి ప్రతినిధిగా హాజరైన లయన్ మదన్ మోహన్ రెపాల తెలంగాణ రాష్ట్రంలో పర్యటన ప్రారంభించి, పలు సేవా కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలను లయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ నల్గొండ గ్రేటర్, లయన్స్ క్లబ్ చౌటుప్పల్ సేవా, లయన్స్ క్లబ్ ఆఫ్ లైఫ్, మరియు 320E డిస్ట్రిక్ట్ లోని ఇతర లయన్స్ క్లబ్స్ సంయుక్తంగా నిర్వహించాయి.

- చౌటుప్పల్ హై స్కూల్ లో మోటార్ పంప్ సెట్ ప్రారంభోత్సవం నిర్వహించబడింది. ఇది పాఠశాల విద్యార్థులకు మంచినీటి సదుపాయాలను మెరుగుపరచడంలో మద్దతు అందిస్తుంది.
- హరితహారం కార్యక్రమం కింద పాఠశాల ఆవరణలో విస్తృతంగా మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణపై విద్యార్థుల్లో అవగాహన పెంచే కార్యక్రమంగా ఇది నిలిచింది.
- చౌటుప్పల్ రెసిడెన్షియల్ గర్ల్స్ స్కూల్ కు చెందిన 10వ తరగతి విద్యార్థులకు ఇంగ్లీష్ నిఘంటువులు పంపిణీ చేయడం ద్వారా వారికి భాషా నైపుణ్యం పెంపొందించేందుకు తోడ్పడే కార్యక్రమం జరిగింది.
- లయన్స్ క్లబ్ అఫ్ ఇంటర్నేషనల్ 320ఇ యువ వికాస్ చైర్మన్ డా. లయన్ కొమటిరెడ్డి గోపాల్ రెడ్డి గారు – ప్రముఖ విద్యావేత్త, పర్యావరణ వేత్త, లోటస్ ల్యాప్ పాఠశాలల ఛైర్మన్ మరియు TRSMA జాతీయ సలహాదారు – తన ప్రేరణాత్మక ప్రసంగంలో విద్యార్థులను సేవా దృక్పథంతో ముందుకు సాగేందుకు ప్రోత్సహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైనవారు:

- డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ మోహన్ రెపాల గారు మరియు మిసెస్ లయన్ రెపాల మేడమ్
- పాస్ట్ మల్టిపుల్ చైర్మన్ లయన్ తీగల మోహన్ రావు గారు మరియు మిసెస్ తీగల గారు
- ఆర్సీలు, జెడ్‌సీలు, ఇతర ప్రముఖ లయన్ నాయకులు – లయన్ చెరుపల్లి నరసింహ, లయన్ బాచుపల్లి రవీందర్ రావు, లయన్ మండడి జనారెడ్డి, లయన్ భాస్కర్ మరియు లేడీ లయన్స్ సభ్యులు.
- అనంతరం అమ్మా-నాన్న ఆనంద ఆశ్రమం వద్ద పలు సేవా కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి:
- ఆలయ నిర్మాణానికి భూమి పూజ
- అన్నదాన కార్యక్రమం – అనాథలు మరియు అవసరమైన వారికి భోజన విందు
- అబ్దుల్లాపూర్‌మెట్ లోని ఆనంద ఆశ్రమంలో – టీషర్ట్‌ల పంపిణీ మరియు రాత్రి భోజన కార్యక్రమం
- ఈ సేవా కార్యక్రమాలన్నీ విజయవంతంగా జరిగాయి. డిస్ట్రిక్ట్ 320E యావత్ లయన్స్ కుటుంబం కలిసి సమిష్టిగా పాల్గొని ఈ కార్యక్రమాలను మరింత అర్థవంతంగా తీర్చిదిద్దారు.
- "మానవ సేవే – మాధవ సేవ" అనే సూత్రాన్ని కొనసాగిస్తూ, లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ సేవా మార్గంలో నిలిచిపోతుంది.





## నారసింహుడి సేవలో సినీనటుడు మురళీమోహన్



యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్: యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామిని బుధవారం ప్రముఖ సినీనటుడు, మాజీ ఎంపీ మురళీమోహన్ దర్శించుకున్నారు. ఫ్యామిలీతో కలిసి గర్భగుడిలో స్వయంభూ నారసింహుడిని దర్శించుకుని ప్రధానాలయ ముఖ మంటపంలో స్వామివారి ఉత్సవమూర్తులకు అష్టోత్తర పూజలు నిర్వహించారు. మొదట ఆలయానికి వచ్చిన ఆయనకు ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. దర్శనం అనంతరం ఆశీర్వచన మండపంలో అర్చకులు ఆయనకు వేదాశీర్వచనం చేయగా.. ఆలయ అధికారులు లడ్డూప్రసాదం, స్వామివారి శేషవస్త్రాలు అందజేశారు. మరోవైపు ఆలయంలో నిత్య పూజలు శాస్త్రోక్తంగా జరిగాయి. ఉదయం సుప్రభాతంతో మొదలైన నిత్య పూజలు రాత్రి పవళింపుసేవతో ముగిశాయి. ఇక భక్తులు జరిపించిన పలు రకాల పూజలు, నిత్య కైంకర్యాల ద్వారా బుధవారం ఆలయానికి రూ.9,40,122 ఆదాయం వచ్చినట్లు ఆలయ ఆఫీసర్లు వెల్లడించారు.

## బీజేపీ నేత గౌలికార్ జవహర్ ఆకస్మిక మృతి

### గౌలికార్ కుటుంబంలో విషాదఛాయలు.. సంతాపం తెలిపిన ప్రముఖులు



యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్: యాదగిరిగుట్ట పట్టణ బీజేపీ ఉపాధ్యక్షులు, ప్రముఖ పారిశ్రామికవేత్త గౌలికార్ జవహర్ (58) బుధవారం మరణించారు. యాదగిరిగుట్ట కు చెందిన గౌలీకార్ వెంకోజి మూడో కుమారుడైన జవహార్ కు గుట్ట పట్టణములో మంచి పేరు ప్రఖ్యాతులు సంపాదించుకున్నారు. ఆయన గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. అయినప్పటికీ రాజకీయాల్లో క్రియాశీలకంగా కొనసాగుతున్నారు. బిజెపి నిర్వహించిన అనేక కార్యక్రమాల్లో కూడా ఆయన పాల్గొన్నారు. ఆయనకు భార్య లత, ముగ్గురు కుమారులు ఉన్నారు. మొదటి కుమారుడు రామ్ శివాజీ హైద్రాబాద్ లో సెటిల్ అయ్యారు. రెండవ కుమారుడు అర్జున్ బ్రిటన్ లో, మూడో కుమారుడు విక్రమ్ కెనడాలో నివాసం ఉంటున్నారు. జవహార్ మృతి పట్ల టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షులు గొట్టిపర్తి భాస్కర్, గౌడ సంఘం రాష్ట్ర నాయకులు గొట్టిపర్తి బాలరాజు గౌడ్, యాదగిరిగుట్ట దేవస్థానం మాజీ ధర్మకర్త గోలికార్ అశోక్ , ప్రముఖ పారిశ్రామికవేత్త, గుట్ట మాజీ కౌన్సిలర్ గౌలికార్ శ్యామ్ లాల్, మాజీ కౌన్సిలర్ గౌలీకార్ కరణ్ లాల్, బిజెపి యాదాద్రి జిల్లా అధ్యక్షుడు ఊట్కూరు అశోక్ గౌడ్, బిజెపి రాష్ట్ర నాయకులు రచ్చ శ్రీనివాస్, లెంకల పల్లి శ్రీనివాస్, గుట్ట పట్టణ అధ్యక్షుడు కర్రే ప్రవీణ్ తోపాటు వివిధ పార్టీల నాయకులు సంతాపం ప్రకటించారు.

## వంగపల్లి అంజయ్య స్వామికి ఘన సన్మానం



సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో బుధవారం యాదగిరిగుట్ట భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం కాచారం శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం వ్యవస్థాపక అధ్యక్షులు వాసవి ఉపాసకులు, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర ధార్మిక పరిషత్ అధ్యక్షులు వంగపల్లి అంజయ్య స్వామికి ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు సిద్దిపేట జిల్లా ఫెర్టిలైజర్ అసోసియేషన్ అధ్యక్షుడు గోలి సంతోష్ శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా గోలి సంతోష్ మాట్లాడుతూ, ప్రజలను భక్తి మార్గం వైపు వెళ్లే విధంగా కృషి చేస్తూ ప్రతి మంగళవారం కాచారం శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో భక్తులకు మహా అన్న ప్రసాదం అందజేస్తూ,పలువురికి ఆదర్శంగా నిలుస్తున్న డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామికి సన్మానం చేయడం జరిగిందని ఆధ్యాత్మిక ధార్మిక సేవా కార్యక్రమాలలో మరింత ముందుకు సాగాలని కోరుకోవడం జరిగిందని అన్నారు, ఈ కార్యక్రమంలో కొండ పోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ అయిత సత్యనారాయణ, ఆలేరు ఆర్యవైశ్య నాయకుడు బిజ్జాల విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు

## మోటకొండూరు ప్రెస్ క్లబ్ జాయింట్ సెక్రటరిగా సుదగాని నవీన్ గౌడ్



మోటకొండూరు, రోమింగ్ న్యూస్: మోటకొండూరు మండలంలోని ప్రెస్ క్లబ్ ఎన్నికలు ఇటీవల నిర్వహించారు. ఈ ఎన్నికల్లో మండల ప్రెస్ క్లబ్ జాయింట్ సెక్రటరిగా మండలంలోని చందేపల్లి గ్రామానికి చెందిన జర్నలిస్ట్ సుదగాని నవీన్ గౌడ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తన మీద నమ్మకంతో ప్రెస్ క్లబ్ జాయింట్ సెక్రటరిగా ఎన్నుకున్నందుకు తోటి జర్నలిస్ట్ లకు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలోని ప్రజా సమస్యలు వెలికి తీసి అధికారుల ప్రజా ప్రతినిదుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు.

